- పారాసిటమాల్ సహా 50 మందులు నాసిరకం
- ఎయిర్‌పోర్టుపై అదానీతో కెన్యా ఒప్పందం రద్దు
- 78 వేలకు బంగారం.. ఒకే రోజు 400 పెంపు
- పెరగనున్న చక్కెర ధరలు!.. కేంద్రం నిర్ణయం
- జాబ్‌లెస్ నుంచి జాబ్‌లాస్ వైపు భారత్!

..లోపలి పేజీల్లో


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

శుక్రవారం FRIDAY 27.9.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 93 ‖ వెల (Price) రూ.6.50 | దశమి


శుక్రవారం, సూర్యోదయం: 6-06, సూర్యాస్తమయం: 6-08. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: దశమి పగలు 1-26 వరకు. నక్షత్రం: పుష్యమి రాత్రి 1-20 వరకు. వర్జ్యం: ఉదయం 8-10 నుంచి ఉదయం 9-54 వరకు. రాహుకాలం: ఉదయం 10-36 నుంచి ఉదయం 12-06 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-30 నుంచి పగలు 9-18 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-30 నుంచి పగలు 1-18 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-28 నుంచి రాత్రి 8-11 వరకు.



# జిల్లాల్లోనూ కూల్చివేత.. మూసీలో ఎర్రగీత



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో ఆక్రమణల కూల్చివేతకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం నెహ్రూనగర్‌లో సర్వే కోసం వెళ్లిన అధికారులను స్థానికులు అడ్డుకుని, వెనక్కి పంపారు. 'ఇండ్ల సర్వే అంటూ వస్తే కండ్లల్లో కారం కొడుతం' అంటూ తీవ్రంగా హెచ్చరిస్తున్న మహిళలు

- మూసీ తీరంపైకి బుల్డోజర్ దౌడు తీయిస్తున్న సర్కార్
- పాలమూరు తరహాలో మరిన్ని జిల్లాల్లో కూల్చివేతలు
- ఎందరి ఉసురుపోస్కుంటే కాంగ్రెస్ కండ్లు సల్లబడ్తయ్
- ఆగ్రహంతో రగిలిన జనం.. ప్రభుత్వంపై శాపనార్థాలు



మూసీ రివర్‌బెడ్ కింద కూల్చివేతల కోసం పురానాపూల్‌లోని ఇండ్లకు ఎరుపురంగుతో మార్కింగ్ చేస్తున్న హైడ్రా, రెవెన్యూ సిబ్బంది

› 2

## ఉన్న మకాన్ ఊడగొట్టే సర్కార్

ఒక్కో రూపాయి జమ చేస్కొని ఆ పైసల్తో కట్టుకున్న ఇండ్లు కూలగొడ్తే ఎట్ల బతకాలె. అసలు ఇండ్లు కూలగొట్టాల్సిన పనేంది. అన్నీ సక్కంగ ఉన్నయంటేనే ఇల్లు కట్టుకున్నం. ఇప్పుడొచ్చి ఎఫ్‌టీఎల్ అంటే ఎట్ల. అయినా గీ గవర్న మెంట్ మాకు చేసిందేం లేదు.. ఉన్నది ఊడ గొట్టుడు తప్ప. ఆఖరికి ఉన్న మకాన్ కూడా కూల్చేయవట్టిరి. ఫస్టు వచ్చి మూడింతలు ఇస్తమన్నరు. ఇప్పుడేమో డబుల్ బెడ్రూం అంటున్నరు. మూడు నాలుగు కుటుం బాలు కలిసి ఉన్నోళ్లం ఇప్పుడు ఒక ఇల్లు ఇస్తే ఎట్ల ఉంటం. ఆఖరికి ఏదీ ఇయ్యరు. ఇదంతా మమ్మల్ని మాయ చేసి ఇక్కడ్నుంచి వెళ్లగొట్టాలని చేస్తున్నరు. అయినా మా ఇల్లు మాగ్గావాలె. రేవంత్‌రెడ్డీ.. మా ఇల్లు జోలికి రావద్దు. మాకేమైనా అయితే నీదే బాధ్యత.

*- ముస్లిం మహిళలు (కేసీఆర్ నగర్ - రామంతపూర్)*

## బ్రదర్స్ కోసమే ఫోర్త్ సిటీ.. వేల కోట్ల కుంభకోణం!


# ఫార్మా సిటీ ఉందా.. లేదా?

- సీఎం అన్నదమ్ములకు దోచిపెట్టే కుట్ర
- భూదందా కోసమే రకరకాల సిటీల పేర్లు
- ఎకరం సేకరించకుండా ఫోర్త్‌సిటీ కడ్తరా?
- ఫార్మాసిటీ 14 వేల ఎకరాల్లో ఉండాలి
- లేదంటే ఆ భూములు రైతులకిచ్చేయాలి
- అందులో రియల్ దందా చేస్తే ఊరుకోం
- కోర్టులను తప్పుదోవ పట్టిస్తే సహించం
- కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ హెచ్చరిక



సిరిసిల్ల జిల్లా కొదురుపాకలో పాఠశాలను ప్రారంభించి చిన్నారులకు స్కూల్ బ్యాగులను అందజేస్తున్న కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నమస్తే తెలంగాణ): ఫార్మాసిటీపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, అది ఉంటుందో, లేదో చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఫార్మాసిటీపై హైకోర్టుకు వాస్తవ పరిస్థితులను తెలియజేయాలని కోరారు. అలా చేయకుంటే అది ముమ్మాటికీ చీటింగ్ కిందికి వస్తుందని, ఇలాంటి నేరానికి పాల్పడుతున్న రాష్ట్ర సర్కారుకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కేవలం తన సోదరులకు, అనయాయులకు వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చే కుంభకోణంలో భాగంగానే రేవంత్‌రెడ్డి ఇదంతా చేస్తున్నారని ఆరోపించారు. ఫార్మాసిటీ › 10వ పేజీలో



## ట్రిపుల్ ఆర్ మార్పులపై న్యాయ పోరాటం

› 10

- హైకోర్టును ఆశ్రయించిన వర్కట్‌పల్లి భూబాధితులు
- ఉన్న పొలాలు గుంజుకుంటే మేం బతికేదెట్లా?
- మొదటి అలైన్‌మెంట్‌నే అమలు చేయాలి: రైతులు




## ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ఆందోళన

చౌటుప్పల్ జంక్షన్ అలైన్‌మెంట్ మార్చాలని ధర్నా › 10

# క్వీన్ సిటీస్ స్కామ్..

ఫోర్త్ సిటీ.. 'ఫ్యూచర్' ట్రేడింగ్!



# సేమ్ టు సేమ్

బెంగళూరు, హైదరాబాద్‌లో ముగ్గు పోస్తున్న కాంగ్రెస్

కొత్త నగరాలకు రెండు ప్రభుత్వాల ఒకే బ్లూప్రింట్

**ప్రత్యేక కథనం-9**

- 5,800 ఎకరాల్లో క్విన్ సిటీ నిర్మాణానికి కర్ణాటక సర్కార్ రెడీ
- అదేబాటలో రేవంత్ సర్కార్.. ఫోర్త్ సిటీ పేరిట ఇప్పటికే హడావుడి
- కర్ణాటకలో హెల్త్‌సిటీ రద్దు .. తెలంగాణలో ఫార్మాసిటీకి ఎసరు!
- అక్కడ శాటిలైట్ ఆర్ఆర్ రూట్ మార్పు.. ఇక్కడ ట్రిపుల్ ఆర్‌దీ అదే!
- ఒకరినొకరు కాపీ కొట్టారా? లేక రెండు నగరాలకూ ఒకే డిజైనరా?
- న్యూ సిటీ మాటున భూదందా.. కాంగ్రెస్ నాయకులపై విమర్శలు

*రెండు వేర్వేరు రాష్ట్రాల్లో రెండు కొత్త నగరాల నిర్మాణం జరుగుతున్నదంటే ఒకటో, రెండో పోలికలు కనిపిస్తాయి. అయితే బెంగళూరులోని 'క్విన్' సిటీ, హైదరాబాద్‌లోని 'ఫోర్త్' సిటీ నిర్మాణంలో దాదాపు అన్ని విషయాలూ అచ్చుగుద్దినట్టు సరిపోతున్నాయి. ప్రాంతం, ప్రధాన నగరానికి దూరం, కనెక్టివిటీ, మౌలిక వసతులు.. అన్నీ సేమ్ టు సేమ్!!*

› 10

| | క్విన్ సిటీ (కర్ణాటక) | ఫోర్త్ సిటీ (తెలంగాణ) |
|---|---|---|
| దిశ | బెంగళూరుకు ఉత్తరం | హైదరాబాద్‌కు దక్షిణం |
| కోర్ సిటీ నుంచి దూరం | 56 కిలోమీటర్లు | 57 కిలోమీటర్లు |
| ఎయిర్‌పోర్టుకు దూరం | 33 కిలోమీటర్లు | 37 కిలోమీటర్లు |
| ఎయిర్‌పోర్టుకు చేరే టైం | 43 నిమిషాలు | 45 నిమిషాలు |
| విస్తీర్ణం | 5,800 ఎకరాలు | 13,972 ఎకరాలు |
| నిర్మించే ప్రాంతం | దొడ్డబల్లాపూర్ | కందుకూరు-ముచ్చర్ల-తుక్కుగూడ |
| ప్రధాన నిర్మాణాలు | ఏఐ సిటీ, నాలెడ్జ్, హెల్త్ వర్సిటీ | ఏఐ సిటీ, స్కిల్ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ |
| వివాదాస్పద నిర్ణయాలు | శాటిలైట్ ఆర్ఆర్ రూట్ మార్పు | ఆర్ఆర్ఆర్ రూట్ మార్పు |
| రద్దయిన గత ప్రాజెక్టు | హెల్త్ సిటీ | ఫార్మా సిటీ |
| ట్రాన్స్‌పోర్ట్ | మెట్రో, ముంబై ఎక్స్‌ప్రెస్ రైలు, గ్రీన్‌ఫీల్డ్ రోడ్లు | మెట్రో రైలు, గ్రీన్‌ఫీల్డ్, రేడియల్ రోడ్లు |

**రెండు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ కొత్త సిటీకి ఒకే బ్లూప్రింట్! డిజైన్‌తోపాటు వివాదాలూ సేమ్.. భూదందా ఆరోపణలూ డిటో!**

న్యూ సిటీ భూమాయకు సంబంధించిన వివరాలు మీ దగ్గర ఉంటే వాట్సాప్ చేయండి **91827 77711**



› 7

# ఓరుగల్లు టూరిజానికి బొగ్గు మసి!

- రామప్ప వద్ద మైనింగ్‌తో పెనుముప్పు .. రామప్ప చెరువు, కోటగుళ్లు, లక్నవరం, మేడారంపైనా 'ఓపెన్ కాస్ట్' ప్రభావం
- ఇప్పటిదాకా ఎటుచూసినా ఆహ్లాదకరం.. తెలంగాణకు తలమానికంగా పర్యాటక ప్రాంతం.. బొగ్గుగనితో బొందలగడ్డగా మారే ప్రమాదం
- మట్టికొండలతో పొంచి ఉన్న వరద ముంపు.. పర్యావరణం, ఊరు, అన్నీ తారుమారు.. చెట్లు, గుట్టలు కొద్దిరోజుల్లోనే మాయం




గురువారం హైదరాబాద్‌లోని ఎస్పీడీసీఎల్ సీఎండీ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న తెలంగాణ విద్యుత్తు ఆర్టిజన్స్ కన్వర్షన్ ఉద్యోగులు

# ఆర్టిజన్లను రెగ్యులర్ చేయాల్సిందే!

- ఆ తర్వాతే ఇతర ఉద్యోగాలను భర్తీచేయాలి › 7
- తెలంగాణ విద్యుత్తు ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ డిమాండ్
- మింట్ కాంపౌండ్‌లో 2 వేల మంది కార్మికుల ఆందోళన
- వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లిన ఎస్పీడీసీఎల్ ఆవరణ



## సహకార డెయిరీలకు సమాధి!

హైదరాబాద్ పాలమార్కెట్‌పై ఆధిపత్యానికి హెరిటేజ్‌యత్నం

- సర్కారు ప్రోత్సాహంతో ప్రాంతేతరుల పెట్టుబడులు
- రాష్ట్రంలోని డెయిరీల మనుగడకే ప్రమాదం › 8
- శ్వేత విప్లవానికి బాటలు వేసిన కేసీఆర్ ప్రభుత్వం
- స్వరాష్ట్ర రైతుల పుట్టిముంచుతున్న రేవంత్ సర్కారు
- ఒక్కో లీటర్‌పై రూ.4 నుంచి రూ.7 వ్యత్యాసం
- అదే ధరకు సేకరిస్తే రాష్ట్ర పాడి రైతుకు తీవ్రనష్టం

## సగం చేప పిల్లలకు సర్కారు కోత

- తొలుత 85 కోట్ల పిల్లల పంపిణీకి ఏర్పాట్లు
- టెండర్ల సమయానికి 40కోట్లకే పరిమితి › 8
- కాంగ్రెస్ ప్రభుత్వం నిధులివ్వకనే ఈ దుస్థితి
- నాలుగుసార్లు టెండర్లు పిలిచినా స్పందన కరువు
- బకాయిలపై ప్రశ్నించిన రైతులకు బెదిరింపులు






## ఐ&పీఆర్‌లో అవినీతి బాణం

- వర్క్ ఆర్డర్లన్నీ 'యారో' అడ్వర్టైజింగ్ ఏజెన్సీకే! › 7
- మార్చిలోనే అక్రెడిటేషన్ సస్పెండైనా ఆగని యాడ్స్
- తెరవెనుక వ్యవహారం నడిపించిన 'బిగ్ బ్రదర్స్'

## రచ్చబండలో రచ్చ రచ్చ

- పెన్షన్ల పెంపు ఏది?.. రుణమాఫీ ఇంకెప్పుడు?
- ఎమ్మెల్యే ఆదినారాయణను నిలదీసిన గ్రామస్థులు › 7

## గతంలో వచ్చినట్టు 24 గంటల కరెంటు ఇప్పుడెందుకు రాదు?

- విద్యుత్తు సిబ్బందికి కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రశ్న
- ఇదో వరస్ట్ డిపార్ట్‌మెంట్
- సర్కార్ మారగానే కరెంటు కోతలా: పర్ణికారెడ్డి › 7